RNI-TELTEL/2017/72695

19 జూలై 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :134

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## విపక్ష కూటమి పేరు ఇండియా

- బెంగళూరులో రెండో రోజు సమావేశమైన ప్రతిపక్షాలు
- బీజేపీని ఎదుర్కోవడానికి 26 పార్టీల కూటమికి పేరు
- ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లుజివ్ అలయెన్స్
- పేరును ప్రకటించిన ఖర్గే
- భారత ప్రయోజనాలు రక్షించేందుకే తమ కూటమి ఏర్పడిందని వ్యాఖ్య
- పేరు, గుర్తు లేని పార్టీలు ఎన్డీయే భేటీకి వస్తున్నాయని ఎద్దేవా
- ఇది బీజేపీ, ప్రతిపక్షాల మధ్య యుద్ధం కాదన్న రాహుల్
- ప్రజల స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కోసం చేస్తోన్న యుద్ధమని వ్యాఖ్య

వివరాలు 2లో..




## టీపీసీసీ రేవంత్ రెడ్డి డీష్టిబొమ్మ దహనం చేసిన న్యాయవాదులు..

### తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ తన్నీరు శ్రీరంగరావు పై టీపీసీసీ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షేమాపన చెప్పాలి..





హైదరాబాద్ జూలై 18(శుభ తెలంగాణ):తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ తన్నీరు(శ్రీరంగరావు పై రేవంత్ రెడ్డి చేసిన అణిచిత వ్యాఖ్యలపై న్యావాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు.నాంపల్లి క్రిమినల్ కోర్టు నుండి నాంపల్లి చౌరస్త వరకు ర్యాలీ నిర్వహించిన న్యాయవాదులు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి,రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..




## సోనియా, రాహుల్ ప్రయాణిస్తున్న విమానం అత్యవసర ల్యాండింగ్

- బెంగళూరులో విపక్ష పార్టీల సమావేశానికి హాజరైన కాంగ్రెస్ అగ్రనేతలు
- బెంగళూరు నుండి ఢిల్లీకి విమానంలో ప్రయాణం
- ప్రతికూల వాతావరణం నేపథ్యంలో భోపాల్ లో అత్యవసర ల్యాండింగ్

వివరాలు 2లో..

# కాంగ్రెస్ ప్రజావ్యతిరేక కూటమి కడుతోంది

### ప్రధాని మోడీ సమక్షంలో 38 పార్టీలతో ఎన్డీయే కూటమి భేటీ

- ఢిల్లీ ది అశోక్ హోటల్‌లో ప్రారంభమైన ఎన్డీయే పక్షాల సమావేశం
- మూడోసారి ఎన్డీయే అధికారంలోకి రావడమే లక్ష్యంగా 38 పార్టీలతో సమావేశం
- హాజరైన షిండే, చిరాగ్ పాశ్వాన్, పవన్ కల్యాణ్, పళనిస్వామి



**ఢిల్లీ శుభ తెలంగాణ):** ఢిల్లీ లోని అశోక్ హోటల్ లో మంగళవారం (జులై 18న) నిర్వహించిన ఎన్డీయే మిత్ర పక్షాల సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ పట్ల అన్ని వర్గాల్లో విశ్వాసం ఉందన్నారు. దేశ ప్రగతిలో ఎన్డీఏ పాత్ర అత్యంత కీలకం అని చెప్పారు. వచ్చే 25 ఏళ్లలో ఎన్డీఏ దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించబోతుందన్నారు. దేశంలో స్థిరమైన పాలన అందించడానికే ఏన్డీఏ కూటమి ఏర్పడిందన్నారు. తాము ఎప్పుడూ కూడా విదేశీ శక్తుల సాయం తీసుకోలేదన్నారు. ఎన్డీఏ కూటమిలో చిన్న, పెద్ద పార్టీలంటూ తేడా ఏం లేదన్నారు. గాంధీజీ, అంబేద్కర్, లోహియా సిద్ధాంతాలను ఎన్డీఏ కూటమి అందిస్తోందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రాంతీయ ఆకాంక్షలు నెరవేరుస్తుందని చెప్పారు. అద్వానీయే ఎన్డీఏ మార్గదర్శకులని, ఏన్డీఏను వాజ్ పేయి, అద్వానీయే నిర్మించారన్నారు ప్రధాని మోదీ. ఎన్డీఏ కూటమి 25 ఏళ్ల నుంచి దేశ ప్రజల సేవలో ఉందన్నారు. ఎన్డీఏ పక్షాలు పీడిత, బలహీన వర్గాల కోసం పోరాడుతున్నాయని చెప్పారు. వారసత్వ రాజకీయాలతో ఏర్పడిన కూటమి చాలా రోజులు నిలువదన్నారు. ప్రజా వ్యతిరేక కూటములు ఎప్పుడు సఫలం కావన్నారు. కాంగ్రెస్ ప్రజావ్యతిరేక కూటమి కడుతోందని మండిపడ్డారు. యూపీఏ హయంలో ప్రభుత్వాని కంటే కూడా మరో సూపర్ పవర్ ఉండేదని వ్యాఖ్యానించారు. యూపీఏ హయంలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. దేశ ప్రగతిని నిలబెట్టిన ఘనత ఎన్డీఏదే అని ప్రధాని మోదీ అన్నారు. నవ భారత నిర్మాణం తమ లక్ష్యన్నారు. దేశప్రజల ఆకాంక్షలను నెరవేర్చమే తమ అజెండా అని.

వివరాలు 2లో..

## బీఆర్ఎస్‌కు షాక్... హైకోర్టు నోటీసులు జారీ

- ఎకరం రూ.50 కోట్లు పలికే భూమిని రూ.3.41 కోట్లకే బీఆర్ఎస్ కు కేటాయించారంటూ పిటిషన్.. హైకోర్టు నోటీసులు
- కోకాపేటలో బీఆర్ఎస్‌కు 11 ఎకరాల భూమి కేటాయింపు
- తక్కువ ధరకు కేటాయించారంటూ పిటిషన్ దాఖలు చేసిన ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్
- కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు షాకిచ్చింది. నాలెడ్జ్ సెంటర్ (సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్) కోసం బీఆర్ఎస్‌కు కోకాపేట్‌లో 11 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో..

### ప్రధాని పదవిపై కాంగ్రెస్ కు
## ఆసక్తి లేదు

### కాంగ్రెస్ చీఫ్ ఖర్గే కీలక వ్యాఖ్యలు



- కాంగ్రెస్‌కు అధికారంపై ఆసక్తి లేదన్న ఖర్గే
- విపక్ష భేటీ.. అధికారం దక్కించుకోవడం కోసం కాదని వ్యాఖ్య
- రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసమని వెల్లడి
- విభేదాలను పక్కనపెట్టి పోరాడాలని పిలుపు

వివరాలు 2లో..

## తప్పుడు సమాచారం, అసత్య ఆరోపణలతో నివేదిక రూపొందించారు

### హిండెన్‌బర్గ్ నివేదికపై మరోసారి స్పందించిన అదానీ!



- తమ సంస్థలపై 'హిండెన్‌బర్గ్' ఇచ్చిన నివేదిక పూర్తిగా దురుద్దేశపూరితమన్న అదానీ
- తమ స్టాక్ ధరలను తగ్గించి లాభాలు పొందాలని చేసిన ప్రయత్నమని ఆరోపణ
- అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఏజీఎంలో ప్రసంగం

వివరాలు 2లో..

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్!

### కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి!

- మామ వెంటే కోడల అనితా రెడ్డి
- ఇప్పటికే అధిష్టానంతో చర్చలు పూర్తి
- మరో మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ కూడా..



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పనున్నారు. తీగలతో పాటు ఆయన మేనకోడలు అనితారెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. అనితా రెడ్డి రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా పని చేస్తున్నారు. తీగలతో పాటు ఆమె కూడా ఇప్పటికే కాంగ్రెస్ వ్యవహాల ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో భేటీ అయి పార్టీలో చేరికపై చర్చించారు. కాగా తీగల కృష్ణారెడ్డి టీడీపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన హైదరాబాద్ మేయర్‌గా

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డిని అధ్యక్ష బాధ్యతల నుండి తప్పించాలి

- ట్రాన్స్ జెండర్లను అవమాని స్తున్నారం టూ లేఖలో పేర్కొన్న దాసోజు
- పేద రైతులకు మూడు గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదన్నారని విమర్శ
- మర్యాద, సంస్కారం లేని వ్యక్తి రేవంత్ అని ఆగ్రహం


వివరాలు 2లో..



# పొంగులేటికి హైకోర్టులో ఊరట

- తమ భూముల్లో ప్రభుత్వ సర్వేపై హైకోర్టును ఆశ్రయించిన పొంగులేటి
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు
- సర్వేపై స్టేటస్ కో ఆర్డర్ జారీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తమ భూములపై ప్రభుత్వం చేస్తున్న సర్వేను సవాల్ చేస్తూ టీకాంగ్రెస్ ప్రచార కమిటీ కోఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైకోర్టును ఆశ్రయిం చారు. పొంగులేటి పిటిషన్ ను ఈరోజు జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం విచారించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సర్వేపై స్టేటస్ కో ఆర్డర్ జారీ చేసింది. సర్వే చేసి రిపోర్టును హైకోర్టుకు సమర్పించాలని... అప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్ట్ 1కి వాయిదా వేసింది. దీంతో పొంగులేటికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించినట్టయింది.



# కాంగ్రెస్ ప్రజావ్యతిరేక కూటమి కడుతోంది

- మొదటి పేజి తరువాయి

ఇందుకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. తాము తలవంచుకునే పనులు ఎప్పుడూ చేయమని చెప్పారు. నిబద్ధతతో తల ఎత్తుకునేలా పాలన కొనసాగిస్తున్నామన్నారు. భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతోందన్నారు. భవిష్యత్తులో ఎన్డీఏతో కలిసి వచ్చే పార్టీలను స్వాగతిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. దేశ ప్రగతిని మార్చడంలో ఎన్డీఏ కీలక భూమిక పోషించిందన్నారు. మిత్ర పక్షాలు వివిధ రకాలుగా ఎన్డీఏకు మద్దతిచ్చాయన్నారు. ఆత్మనిర్భర్, అభివృద్ధి చెందిన భారత్ కోసం లక్ష్యం సాకారానికి కృషి చేశామన్నారు. భారతీయులు కొత్త సంకల్పంతో ముందడుగు వేస్తున్నారని చెప్పారు. ఎన్ –న్యూ ఇండియా, డి –డెవలప్ నేషన్, ఎ –యాస్పిరేషన్ ఆఫ్ పీపుల్ అంటూ ఎన్డీఏకు మోదీ కొత్త నిర్వచనం ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఎన్డీఏ నిజాయితీగా వ్యవహరించిందని, ప్రతికూల రాజకీయాలు చేయలేదని మోదీ అన్నారు. ఓటర్ల తెలివితేటలను ప్రతిపక్షాలు తక్కువ అంచనా వేస్తున్నాయని చెప్పారు. రాజకీయాల్లో కేవలం పోటీతత్వం మాత్రమే ఉంటుందని చెప్పిన ఆయన.. అది శత్రుత్వంగా మారకూడదన్నారు. దురదృష్టవశాత్తు ఇప్పుడున్న ప్రతిపక్షం.. అధికార పక్షాన్ని దుర్భాషలాడటమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. దేశాన్ని రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ఉంచుతామన్నారు ప్రధాని మోదీ. 2024లోనూ తిరిగి ఎన్డీఏ అధికారంలోకి వస్తుందని ప్రపంచ దేశాలకు కూడా తెలుసని మోదీ వ్యాఖ్యానించారు. అమెరికా, బ్రిటన్, యూఏఈ వంటి దేశాలు ఎన్డీఏ ప్రభుత్వంతో సంబంధాలు పెంచుకోవాలని చూస్తున్నాయని, ఎందుకంటే అదే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని వాళ్లకు తెలుసని మోదీ తెలిపారు. దేశంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. బెంగళూరులో 26 విపక్ష పార్టీలు సమావేశం కాగా.. అటు ఢిల్లీలో ఎన్డీయే కూటమి కూడా 38 పార్టీలతో తన బలాన్ని నిరూపించుకునే పనిలో నిమగ్నమైంది. ఈ రోజు ఢిల్లీలోని అశోక హోటల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో ఎన్డీయే కూటమి భేటీ జరిగింది. వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎన్డీయే బల నిరూపణగా భావించే ఈ సమావేశానికి అధ్యక్షత వహించాల్సిన ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఢిల్లీలోని హోటల్ అశోకకు చేరుకున్నారు. ఈ సమావేశానికి వచ్చిన ప్రధాని మోదీకి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఘనస్వాగతం పలికారు. భారత్ అంతటా విస్తరించి ఉన్న తమ కూటమి భాగస్వాములతో నేడు సమావేశం జరగనుండటం సంతోషంగా ఉందని భేటీకి ముందు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ప్రాంతీయ ఆకాంక్షలు నెరవేరడానికి, దేశ అభివృద్ధికి ఇది సరైన సమయమని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముందు కూటమిలో ఉన్న పార్టీల నేతలు ప్రధాని మోదీకి పూల మాలతో సత్కరించారు.

వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్‌డీఏను గట్టెక్కించడానికి, అభివృద్ధి చెందుతున్న మహా ప్రతిపక్ష కూటమి 'ఇండియా'కు వ్యతిరేకంగా ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించడానికి బీజేపీ కొనసాగుతున్న ప్రయత్నాలలో ఈ సమావేశం ఓ భాగమని తెలుస్తోంది. ఎన్డీఏ కూటమికి హాజరైన పార్టీలు చాలావరకు చిన్న పార్టీలు. తక్కువ ఎంపీలు ఉన్న పార్టీలు కాగా.. మరికొన్నింటికి అసలు ఎంపీలే లేరు. ఏదైమైన ఈ భేటీతో వచ్చే ఎన్నికల్లో సీట్ల పంపకాల విషయంలో తేల్చుకునే అవకాశంగా ఈ భేటీని చిన్న పార్టీలు భావిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. వచ్చే ఎన్నికల కోసం బీజేపీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. యూపీ, బీహార్ లాంటి పెద్ద రాష్ట్రాల్లో తమ పట్టును నిలుపుకునేందుకు అన్ని చర్యలు చేపడుతోంది.

**ఎన్డీయే భేటీలో పాల్గొన్న పార్టీలు ఇవే..**

బీజేపీ, శివసేన (ఏక్‌నాథ్ షిండే గ్రూప్), ఎన్‌సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, అజిత్ పవార్), ఏఐఏడీఎంకే, అప్నా దళ్, ఎన్‌పీపీ (నేషనల్ పీపుల్స్ పార్టీ, మేఘాలయ), ఎన్‌డీపీ (నేషనలిస్ట్ డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ), లోక్ జన్ శక్తి పార్టీ (రామ్ విలాస్ పాశ్వాన్), ఏజేఎస్‌యూ (ఆల్ జార?ండ్ స్టూడెంట్స్ యూనియన్), ఎస్కేఎం (సిక్కిం క్రాంతికారి మోర్చా), ఎంఎన్‌ఎఫ్ (మిజో నేషనల్ ఫ్రంట్), ఐపీఎఫ్‌టీ (ఇండిజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర), ఎన్‌పీపీ (నేషనల్ పీపుల్స్ పార్టీ, మేఘాలయ), ఆర్‌పీఐ(రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా), ఏజీపీ (అసోం గణ పరిషత్), పీఎంకే (పట్టాలి మక్కల్ కట్చి), టీఎంసీ (తమిళ మనీలా కాంగ్రెస్), (యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్, అస్సాం), ఎస్‌బీఎస్‌పీ (సుహెల్దేవ్ భారతీయ సమాజ్ పార్టీ, ఓం ప్రకాష్ రాజ్‌భర్) సమావేశానికి హాజరయ్యాయి.

ఆ పార్టీలతో పాటు శిరోమణి అకాలీదళ్ (సంయుక్త్, ధాడియాల్), ఎంజీపీ (మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ), జేజేపీ (జననాయక్ జనతా పార్టీ), రాష్ట్రీయ లోక్ జన శక్తి పార్టీ, రాష్ట్రీయ సమాజ్ పక్ష్, జన్ సురాజ్య శక్తి పార్టీ, కుకీ పీపుల్ కూటమి, యునైటెడ్ డెమోక్రటిక్ మేఘాలయ, నిషా, హెచ్‌ఎస్‌పీడీపీ, నిషా , అఖిల భారతీయ ఎన్‌ఆర్ కాంగ్రెస్, హెచ్‌ఏఎం (జీతన్ రామ్ మాంఝీ), జనసేన పార్టీ, హర్యానా లోక్ హిట్ పార్టీ, భరత్ ధర్మజన్ సేన, కేరళ కామ్రాజ్ కాంగ్రెస్, పుతియా తమిళగం, గోరఖా ఎన్‌ఎల్‌ఎఫ్ పార్టీలు కూడా సమావేశానికి హాజరయ్యాయి.

# విపక్ష కూటమి పేరు ఇండియా

**బెంగళూరు** : అధికారం కోసం దేశాన్ని బీజేపీ ఆక్రమించే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశం కొద్దిమంది చేతుల్లోకి పోతుందని..దేశం సొమ్మునంతా కొందరికే పంచిపెడుతున్నారని మండిపడ్డారు. అందుకే బీజేపీపై పోరాటం చేసేందుకు I N DI A పేరుతో కూటమి ఏర్పాటు చేసినట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. ప్రజల కోసం చేసే ఈ పోరాటమని..అందుకే ఇండియా పేరు వచ్చేలా పెట్టామని చెప్పారు. ఈ పోరాటం ఎన్టీఏ వర్సెస్ ఇండియా మధ్య యుద్ధం కాదని..దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం, దేశ స్వేచ్ఛ కోసం జరిగే యుద్ధమన్నారు. బీజేపీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని మండిపడ్డారు. జాతీయ స్థాయిలో 26 విపక్ష పార్టీలు I N DI A కూటమిగా ఏర్పాటయ్యాయి. I N DI A అంటే ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్. కూటమికి I N DI A అని పేరు రాహుల్ గాంధీ ప్రతిపాదించారు. రాహుల్ ప్రతిపాదనను విపక్షాలు ఆమోదించాయి. ఈ సమావేశానికి మొత్తం 26 పార్టీలు హాజరైనట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఈ దేశ ప్రజల ప్రయోజనాలు పరిరక్షించేందుకు బెంగుళూరులో విపక్షాల భేటీ జరిగిందన్నారు. 11 మంది సభ్యులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**ఏజెన్సీలను కేంద్రం ప్రతిపక్షాలపై ఉపయోగిస్తోంది : మల్లికార్జున ఖర్గే**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. సీబీఐ, ఈడీలతో విపక్ష నాయకులపై దాడులు చేయిస్తోందన్నారు. పట్నాలో జరిగిన విపక్షాల భేటీలో 16 పార్టీలు సమావేశమైతే.. ఇవాల్టి భేటీలో 26 పార్టీలు హాజరయ్యాయని ఖర్గే చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ చాలా ముఖ్యమన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై కూటమిగా పోరాడాల్సి ఉందన్నారు.

సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని, ఈ పోరాటంలో విజయం సాధిస్తామనే నమ్మకం ఉందని ఖర్గే చెప్పారు.

విపక్షాల కూటమి పేరు I N DI A (ఇండియన్ నేషనల్ డెవలప్ మెంట్ ఇన్ క్లూజివ్ అలయన్స్) గా నామకరణం చేశారు. దేశాన్ని రక్షించడమే కూటమి ప్రధాన ఎజెండా అని ఖర్గే చెప్పారు. 11 మందితో కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఏజెన్సీలను కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఉపయోగిస్తోందని ఖర్గే ఆరోపించారు. 2024 ఎన్నికల్లో ఐక్యంగా పోరాడుతామన్నారు. ముంబైలో మరోసారి ఇండియా ఫ్రంట్ భేటీ ఉంటుందన్నారు. ఎన్డీఏలో 38 పార్టీలు ఉన్నాయన్నది అబద్ధమని చెప్పారు.

# రేవంత్ రెడ్డిని అధ్యక్ష బాధ్యతల నుండి తప్పించాలి

**హైదరాబాద్** :టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని ఆ పదవి నుండి తప్పించాలని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి మంగళవారం బహిరంగ లేఖ రాశారు. రైతులకు మూడు గంటల విద్యుత్ చాలని అవమానించడం, ప్రజలను కించపరిచేలా కులాల పేరుతో దూషిస్తున్నారని ఆ లేఖలో నిప్పులు చెరిగారు. ఈ మేరకు ఆయన లేఖలో...

ఓ వైపు మహిళా విభాగం కార్యదర్శిగా ట్రాన్స్‌జెండర్ మహిళ అపర్ణారెడ్డిని నియమించినట్లు ఏఐసీసీ చెబుతోందని, కానీ రేవంత్ మాత్రం వారిని తన చర్చల్లోకి లాగి దుర్భాషలాడుతున్నారన్నారు. యాదవులు, దొమ్మర్లు, వంశరాజులను హేళన చేయడంతో పాటు మిగతా కులాలను చులకన చేస్తున్నారన్నారు. కులాలను తక్కువ చేసి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి బాధ్యతారాహిత్యమైన నాయకుడిని సంఘం నుండి బహిష్కరించాలని, రేవంత్ తన అగ్రకుల అహంకారాన్ని బయట పెట్టుకుంటున్నారని నిప్పులు చెరిగారు. మూడు ఎకరాల భూమి ఉన్న పేద రైతులకు మూడు గంటల కంటే ఎక్కువ విద్యుత్ అవసరం లేదని మాట్లాడారని, ఇలాంటి మూర?పు మాటలతో తెలంగాణ రైతులను అవమానిస్తున్నారన్నారు. రేవంత్ ఇష్టారీతిన మాట్లాడుతుంటే ఖర్గే, రాహుల్, ప్రియాంకలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు. కేసీఆర్ పాలనలో సమాజంలోని ప్రతి వర్గానికి ఎంతో గౌరవం ఉందన్నారు. రేవంత్ నోటికి అదుపులేకుండా మాట్లాడుతున్నారని, అవతలి వ్యక్తులను, వారి వయస్సును, వారి కులాలను లెక్క చేయకుండా మాట్లాడుతున్నారన్నారు. మర్యాద, సంస్కారం లేని వ్యక్తి రేవంత్ అని, ఆయన ఒక మానసిక రోగి అని దుయ్యబట్టారు. నాయకులను, వ్యాపారవేత్తలను బెదిరిస్తున్నాడని ఆరోపించారు. అతడిని క్వారంటైన్‌లో ఉంచాలని, నేర చరిత్ర ఉన్న వ్యక్తి రేవంత్‌ని టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించి భారత జాతీయ కాంగ్రెస్ తప్పు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని భావిస్తే.. రేవంత్ ను వెంటనే అధ్యక్ష బాధ్యతల నుండి తొలగించాలని, ఆయనతో అన్ని వర్గాలకు క్షమాపణలు చెప్పించాలన్నారు.

# బీఆర్ఎస్‌కు షాక్... హైకోర్టు నోటీసులు జారీ

- మొదటి పేజి తరువాయి

జారీ చేసిన ఉత్తర్వులపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వాధికారులకు, బీఆర్ఎస్?కు హైకోర్టు నోటీసులు జారీచేసింది. బీఆర్ఎస్? కు కోకాపేటలో 11 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపుపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభ రెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. నాలెడ్జ్ సెంటర్ పేరు కేవలం ప్రభుత్వ కవర్ స్టోరీ అని.. బీఆర్ఎస్‌కు పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడమే ఈ కేటాయింపు వెనుక అసలు ఉద్దేశమని పద్మనాభ రెడ్డి ఆరోపించారు. బంజారాహిల్స్ లో ఇప్పటికే బీఆర్ఎస్ కార్యాలయం ఉందని.. ప్రజల సొమ్ముతో హైదరాబాద్‌లో మరో కార్యాలయం అవసరం లేదని పిల్‌లో పేర్కొన్నారు. ఈ పిటీషన్?పై హైకోర్టులో విచారణ జరిగింది. రూ. 50 కోట్ల విలువైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ కు కేవలం రూ. 3.41 కోట్లకే కేటాయించారని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భూ కేటాయింపు డాక్యుమెంట్లను రహస్యం చేశారని అన్నారు. అయితే ఈ భూమిలో మానవ వనరుల అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పేందుకు కేటాయించామని ప్రభుత్వం పేర్కొంది. అయితే హైదరాబాద్‌లో మర్రి చెన్నా రెడ్డి హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్ లాంటి సంస్థలు కూడా అదే ఉద్దేశ్యంతో ఉండగా కొత్త కేంద్రం అవసరమేంటని పిటీషనర్ తరఫు న్యాయవాది ప్రశ్నించారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కు , తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను హైకోర్టు ఆగస్టు 16కి వాయిదా వేసింది. కోకాపేటలో బీఆర్ఎస్ కు 11 ఎకరాలు కేటాయిస్తూ..తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్ నిర్ణయం మేరకు ఆ స్థలాన్ని బీఆర్ఎస్ కు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీనికి సంబంధించిన జీవోను గోప్యంగా ఉంచింది. కోకాపేటలో ప్రస్తుతం మార్కెట్ ధర ఒక్కో ఎకరానికి సగటున రూ. 50 కోట్లు పలుకుతుంది. అయితే ప్రభుత్వం మాత్రం బీఆర్ఎస్ కు ఎకరానికి రూ. 3.41 కోట్లకే కట్టబెట్టింది. ప్రభుత్వానికి చెందిన స్థలాన్ని పార్టీ అవసరాల కోసం ఇవ్వడాన్ని ఫోరం తప్పుపట్టింది. దీనిపై హైదరాబాద్‌కు చెందిన ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రధాన కార్యదర్శి పద్మనాభరెడ్డి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు.

## హిండెన్‌బర్గ్ నివేదికపై మరోసారి స్పందించిన అదానీ!

తమ సంస్థలపై అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ 'హిండెన్‌బర్గ్' ఇచ్చిన నివేదిక పూర్తిగా దురుద్దేశపూరితమని అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ అన్నారు. తమ ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకే నిరాధార ఆరోపణలు చేశారని చెప్పారు. ఈ రోజు అదానీ ఎంటర్‌ప్రైజెస్ వార్షిక సమావేశం (ఏజీఎం)లో షేర్ హోల్డర్లను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. "భారత చరిత్రలోనే అతిపెద్ద ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫరింగ్ (ఎఫ్‌పీవో)ను ప్రారంభించేందుకు మేం సిద్ధపడుతున్న వేళ.. హిండెన్‌బర్గ్ ఈ నివేదికను ప్రచురించింది. తప్పుడు సమాచారం, అసత్య ఆరోపణలతో ఆ నివేదికను రూపొందించారు. మా ప్రతిష్ఠను దెబ్బతీయడం, మా స్టాక్ ధరలను తగ్గించి లాభాలను ఆర్జించాలన్న లక్ష్యంతోనే ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నం అది" అని గౌతమ్ అదానీ మండిపడ్డారు. తమ కంపెనీ ఎలాంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడలేదని నిపుణుల కమిటీ గుర్తించిందని ఆయన తెలిపారు. నిపుణుల కమిటీ నివేదికతో వాటాదారుల్లో విశ్వాసం పెరిగిందన్నారు. మోసపూరిత లావాదేవీలు, స్టాక్ ధరల తారుమారు వంటి అవకతవకలకు అదానీ గ్రూప్ పాల్పడిందంటూ గతంలో హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. జనవరి 24న హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడిన తర్వాత అదానీ గ్రూప్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆ ఎఫెక్ట్‌తో ఎఫ్‌పీఓను అర్ధంతరంగా ఉపసంహరించుకుంది. ఈ రిపోర్టుపై ఈ ఏడాది మే నెలలో నిపుణుల కమిటీ మధ్యంతర నివేదిక ఇచ్చింది. అవకతవలకు సంబంధించి ఎటువంటి సాక్ష్యాలూ కనిపించలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ నివేదికను సెబీ పరిశీలిస్తోంది.

## ప్రధాని పదవిపై కాంగ్రెస్ కు ఆసక్తి లేదు

ప్రతిపక్ష నేతల సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాని పదవిపై ఆసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. "కాంగ్రెస్‌కు అధికారంపైనా, ప్రధాన మంత్రి పదవిపైనా ఆసక్తి లేదు. ఈ సమావేశం ఉద్దేశం.. అధికారం దక్కించుకోవడం కాదు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయాన్ని కాపాడుకోవడం" అని చెప్పారు. "మనవి 26 పార్టీలు.. 11 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాం. బీజేపీకి సొంతంగా 303 సీట్లు రాలేదు.. మిత్రపక్షాల ఓట్లను ఉపయోగించుకుంది. తర్వాత ఆయా పార్టీలను విస్మరించింది" అని ఆరోపించారు. తమ మధ్య కొన్ని విభేదాలున్నా.. అవి సిద్ధాంతపరమైనవి కాదని విపక్ష భేటీలో ఖర్గే పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం చిన్నపాటి విభేదాలను మనం పక్కనపెట్టి పోరాడగలమని వ్యాఖ్యానించారు. మోదీ హయాంలో అణగారిన వర్గాల హక్కులను కాలరాస్తున్నారని ఖర్గే దుయ్యబట్టారు. కర్ణాటకలోని బెంగళూరులో 26 ప్రతిపక్ష పార్టీల నేతలు సోమవారం సమావేశమైన విషయం తెలిసిందే. రెండో రోజైన మంగళవారం పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని దీటుగా ఎదుర్కొనేందుకు అవసరమైన వ్యూహాలను ఈ భేటీలో ఖరారు చేయనున్నారు. యూపీఏ పేరు మార్పు విషయంలోనూ కసరత్తు సాగిస్తున్నారు. నాలుగైదు పేర్లను పరిశీలిస్తున్న నేతలు.. నేడు నూతన కూటమి పేరును ప్రకటించే అవకాశం ఉంది. ఈ కూటమికి చైర్ పర్సన్ గా సోనియా గాంధీని నియమించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

## సోనియా, రాహుల్ ప్రయాణిస్తున్న విమానం అత్యవసర ల్యాండింగ్

కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో వారు ప్రయాణిస్తున్న విమానం భోపాల్?లో ఎమర్జెన్సీ ల్యాండ్ అయింది. బెంగళూరులో ప్రతిపక్ష పార్టీల భేటీ తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఢిల్లీకి బయలుదేరారు. ఈ క్రమంలో విమానంలో సాంకేతిక సమస్య రావడంతో భోపాల్ లోని?రాజాభోజ్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేసినట్లు సమాచారం. అంతేకాకుండా ప్రతికూల వాతావరణం కూడా విమాన ప్రయాణానికి ఆటంకంగా మారినట్లు తెలుస్తోంది.జులై 18వ తేదీ మంగళవారం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఇద్దరు బెంగళూరులో జరిగిన ప్రతిపక్షాల కూటమి సమావేశంలో పాల్గొన్నారు. ఆ తర్వాత ప్రత్యేక ఛార్టర్డ్ ఫ్లైట్‌లో బెంగళూరు నుంచి ఢిల్లీకి బయలుదేరారు. ఈ క్రమంలో విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విమానాన్ని భోపాల్ విమానాశ్రయానికి మళ్లించారు. అనంతరం విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు ఊపిరిపీల్చుకున్నాయి. భోపాల్ నుంచి ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఢిల్లీకి బయలుదేరనున్నట్లు సమాచారం.

## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్!

- మొదటి పేజి తరువాయి

పని చేశారు. 2009 ఎన్నికల్లో మహేశ్వరం నియోకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2014లో టీడీపీ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. 2018లో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి చేతిలో ఓడిపోయారు. అయితే మహేశ్వరం నుంచి గెలిచిన సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్‌లో చేరి మంత్రిగా పని చేస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో ఆదిపత్య పోరు కొనసాగింది. ఈ క్రమంలో ఆయనకు పార్టీలో ప్రాధాన్యత తగ్గిందని అసంతృప్తి చెందారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. త్వరలో ఆ పార్టీ కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నారు.

## టీపీసీసీ రేవంత్ రెడ్డి డీష్టిబొమ్మ దహనం చేసిన న్యాయవాదులు..

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి గాంధీభవన్ లో న్యాయవాదులు ప్లీడర్లు, చెట్టుకింద గొడుగులు,అంటూ చేసిన వ్యాఖ్యలు న్యాయవాదుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓటుకు నోటు కేసులో న్యాయవాదులే వాధిస్తున్నారని గుర్తించుకోవలని సూచించారు.నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడలని రేవంత్..కబడ్ధార్ అని హెచ్చరించారు.న్యాయవాదులకు వెంటనే క్షేమాపన చెప్పాలని లేనిచో న్యాయవాదుల ఆగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరికలు జారీచేశారు.నువ్వు ఒక పెయింటర్ వే టిపిసిసివి అయినప్పుడు ఒక న్యాయవాది, తెలంగాణ ఉద్యమకారుడు,చైర్మన్ అయితే తప్పేముంది అని చురకలు పెట్టారు.ఈ కార్యక్రమంలో పులిగారి గోవర్ధన్ రెడ్డి,లాలా రామన్న,జక్కుల లక్ష్మణ్,కొమురయ్య, అజయ్,వల్లి ఉర్ రయమాన్, నరేందర్ కుర్మా, సఫియా బేగం,ఇంద్ర సెనారెడ్డి, బాల్ రాజ్ గౌడ్,అరుణ్,శ్యామ్,మంత్రి రవీందర్,గంప వెంకటేశ్,గడ్డం శ్రీరామ్, తిరుపతి, సల్మాన్,కిరణ్,దేవేందర్, శ్రీధర్,శ్రీనివాస్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## బోధన్ 231 కోట్ల స్కాంలో సీఐడీ ఛార్జిషీట్?

బోధన్ నకిలీ కమర్షియల్ చలాన్ల కేసులో సీఐడీ అధికారులు కోర్టుకు ఛార్జిషీట్ సమర్పించారు. 231 కోట్లకు పైగా ప్రభుత్వ ఖజానాకు జమ కావాల్సిన డబ్బు రాకుండా పోయిన ఈ కేసులో కమర్షియల్? ట్యాక్స్ విభాగంలో పని చేస్తున్న పలువురు అధికారులను నిందితులుగా పేర్కొన్నారు. సీఐడీ అదనపు డీజీపీ మహేశ్ భగవత్? తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్? టౌన్ వాస్తవ్యులు, తండ్రీకొడుకులైన సింహాద్రి లక్ష్మీశివరాజ్, సింహాద్రి వెంకట సునీల్?లు ప్రైవేట్? ట్యాక్స్ ఆడిటర్స్ గా పని చేస్తున్నారు. వీరి వద్ద విశాల్ పటేల్, నారాయణ దాస్? వెంకట కృష్ణమాచారి, సత్యవెంకట కృష్ణకుమార్, మహేశ్, రాకేశ్, రమణ, వంగల శ్రీనివాస్, మహ్మద్?నజీరుద్దీన్?, అర్రోజుల రాజేశ్?వీరి వద్ద ఉద్యోగులు. వీళ్లంతా కలిసి తేలికగా కోట్లాది రూపాయలు సంపాదించటానికి నకిలీ కమర్షియల్ ట్యాక్స్ కుట్రకు తెర లేపారు.

# మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా సైకత శిల్పం







- రెండు రోజుల వ్యవధిలో రెండు లారీల ఇసుకతో తయారు
- జన్మదిన కానుకగా రూపొందించి అభిమానం చాటుకున్న విద్యార్థి నేతలు కల్లెట్లపల్లి శోభన్ బాబు ,జిల్లా శంకర్

**శుభ తెలంగాణ :**రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ మినీ ట్యాంక్ బండ మీద రూపొందించిన శాండ్ ఆర్ట్ తో కూడిన సైకత శిల్పం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఉద్యమ కాలం నుండి మంత్రి జగదీష్ రెడ్డికి అనుంగు అనుచరుడిగా ఉన్న జిల్లా శంకర్,కల్లెట్లపల్లి శోభన్ బాబు లు ఎన్నో వ్యయ ప్రయాసాలకొనర్చి ఈ సైకత శిల్పాన్ని తయారు చేయించాడు.వర్షం పడుతుండడం తో ముందస్తు జాగ్రత్తగా ప్రత్యేక పందిరి వేయించి దానికింద ఇది రూపొందించారు. జిల్లా బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్లు జిల్లా శంకర్, కల్లెట్లపల్లి శోభన్ బాబు ఇందు కోసం విజయవాడ నుండి శాండ్ ఆర్ట్ నిపుణులు బాలాజీ వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఆరుగురు కళాకారులు దీనిని రెండు రోజుల వ్యవధిలో రూపొందించినారు.ఇందు కోసం రెండు లారీల ఇసుకను వినియోగించినట్లు ఆర్టిస్ట్ వర ప్రసాద్ వెల్లడించారు.సూర్యాపేట అభివృద్ధి సూరీడు జగదిషుడు అంటూ ఇసుకతోటే రాయించి అద్భుతమైన మంత్రి జగదీష్ రెడ్డి సైకత శిల్పం మంత్రి జగదీష్ రెడ్డి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఐటి మంత్రి కేటీఆర్ తుంగతుర్తి శాసన సభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ ల చిత్రాలను ఇందులో పొందు పరిచారు.ఉదయం నుండి వేలాది మంది పట్టణ ప్రజలు ఈ శిల్పాన్ని సందర్శించాగ సాయంత్రం మంత్రి జగదీష్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి శాసన సభ్యులు గాధరి కిశోర్ కుమార్ తదితరులు ఈ శిల్పాన్ని సందర్శించి ఎంతో ఓపికతో రూపొందించిన జిల్లా శంకర్, కల్లేటలపల్లి శోభన్ బాబు లను అభినందించారు.

## 11 మంది ప్రయాణికుల మృతి కారణమైన ఆటో డ్రైవర్ కు పది సంవత్సరాల జైలు శిక్ష



**శుభ తెలంగాణ :**ఆటోను అజాగ్రత్తగా నడిపి 11 మంది మృతికి కారణమైన ఆటో డ్రైవర్ కు పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ మంగళవారం కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది.ముప్కాల్ నుండి మెండోరా కు 25/03/2018 రోజున %ూ 16 ఖదీ% 5782 గల ఆటో లో గోపి శ్రీనివాస్ అనే ఆటో డ్రైవర్ పిల్లలు, పెద్దలు మొత్తం 18 మందిని ఎక్కించుకొని మార్గ మధ్యంలో మెండోరా గ్రామ శివారు కి రాగానే ఆటోని అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డు పక్కన గల వ్యవసాయ బావిలో ఆటోని పడవేయడం జరిగింది. అప్పటి ఎస్సై పి.రాఘవేంధర్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. సీఐ రమణా రెడ్డి దర్యాప్తు చేశారు.ఆ ఆటో లో మొత్తం 11 మంది ప్రయాణికులు ట 6 గురు చిన్న పిల్లలు,5 గురు పెద్ధలు ఊ చనిపోయారు.ఈ కేసు నిజామాబాద్ సెకండ్ ఏడిజె ఎస్సీ ,ఎస్టీ కోర్టు లో విచారణ జరగింది.ఈ కేస్ ను పి పి కవితా రెడ్డి వాదించారు.18/07/2023 మంగళవారం జడ్జి టి . శ్రీనివాస్ నిందితునికి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష , రూపాయలు 2,500 జరిమానా విధించారు. ఈ జరిమానా కట్టకుంటే 3 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ కేసు లో సాక్షులను ప్రవేశ పెట్టిన మెండోర కోర్టు కానిస్టేబుల్ ఎస్.నరేశ్ , కేసును పర్యవేక్షించిన ఆర్మూర్ రూరల్ సర్కిల్ సీఐ బి.గోవర్ధన్ రెడ్డి,మెండోరా ఎస్సై జి శ్రీనివాస్ లను ఆర్మూర్ ఏసీపి ప్రభాకర్ రావు అభినందించారు.

## రైతుల సంక్షేమం కోసమే అనేక పథకాలు అమలు



**శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని మంగళవారం రైతు వేదికలలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసినటువంటి వ్యాఖ్యలు, రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ అవసరం లేదు, కేవలం మూడు గంటల కరెంటు అవసరమని చేసిన వాక్యాలను వ్యతిరేకంగా రైతు వేదిక దగ్గర రైతుల సమావేశం నిర్వహించడం జరిగింది, రాయికోడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ మూడు పంటల బిఆర్ఎస్ పార్టీ కావాలా మూడు మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ దేశ క నేత కేసిఆర్ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ మరియు రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ, రైతులకు సకాలంలో విత్తనాలు అందించడం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బసవరాజ్, ప్రధాన కార్యదర్శి శంకర్, పటేల్, జడ్పిటిసి మల్లికార్జున పాటిల్,ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్, ఎంపీపీ మమత అశోక్,వివిధ గ్రామ ఎంపీటీసీలు,గ్రామ సర్పంచులు, రైతు సమన్వయ సమితి,గ్రామ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలురైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి.**



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**డెంగ్యూ మలేరియా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు మున్సిపల్ కమిషనర్ సరస్వతి అన్నారు. మంగళవారం ఐదవ వార్డ్ లోని అంగడి. 12 వ వార్డ్.16 వ వార్డును వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అంగడి నిర్వహణ రహదాలను చెక్ చేయడం జరిగిందన్నారు. 12వ వార్డులో బుషెస్ డోజర్ సహాయంతో కట్ చేయడం జరుగుతుందని 16 వార్డులో డ్రైనేజీ సిస్టంను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు డెంగ్యూ మలేరియా బారిన పడకుండా ఉండుటకు నీరు నిల్వ ఉన్న గుంతలలో ఈ ఆయిల్ బాల్స్ వేయడానికి సిద్ధం చేస్తున్నామని ఈ ఆయిల్ బాల్స్ ద్వారా నిల్వ ఉన్న నీటిలో లో ఆయిల్ తెట్ట పరచుకొని దోమ నివారణ లార్వా అభివృద్ధి పూర్తిగా నిలిచి తద్వారా దోమల నివారణ జరిగి అవి పెట్టిన లార్వాలు పూర్తిగా నశించి పోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్. నాయకులు బిజ్జాల అనిల్. జై సింగ్ నాయక్. జవాన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యేను అడ్డుకోవడానికి ప్రయత్నాలు



**డోర్నకల్ శుభ తెలంగాణ :**కురవి మండలంలోని గ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవం కార్యక్రమాలు చేస్తూ పర్యటన చేస్తుంటే కొంత మంది గిట్టని వారు,కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచిది కాదు.ఎమ్మెల్యే ప్రజల అవసరాలు ఏమేమి ఉన్నాయో తెలుసుకోవడాని వచ్చినప్పుడు మంచి మనసుతో, మంచి ఆలోచనతో ప్రజలు తమ అవసరాలు ఎమ్మెల్యే దృష్టికి తెస్తుంటే,కొంతమంది మాత్రం మీడియాలో ఫోజుల కోసం మేము ఎమ్మెల్యే అడ్డుకున్నాము అని గొప్పలు చెప్పుకుంటున్నారు.ఇది వారి విజ్ఞతకె వదిలేస్తున్నాము.ఈ నియోజకవర్గములో ప్రతి తండాకు బీటీ రోడ్డు,ప్రతి తండాలో,ప్రతి ఊరిలో సీసీ రోడ్లు వేయించిన ఘనత రెడ్యానాయక్ .అయిన ఒక ప్రజాప్రతినిధి వస్తుంటే గో బ్యాక్ అనడం వారి కుటిల సంస్కారంకు అద్దం పడుతోంది.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరైనా తిరగవచ్చు,రేపు మీ నాయకుడు వచ్చినప్పుడు మేము అట్లనే అడ్డుకుంటే గ్రామాల్లో తిరుగగలుగుతారా...అయిన మేము మీ లాంటి అడ్డుకునే ప్రయత్నం చేయం.ప్రజాస్వామ్య వ్యవస్థ ను గౌరవిస్తము.గ్రామాల్లో యువకులు ఎవరో చెపితే దయచేసి ఆగం కావద్దు.... మీ భవిష్యత్తు నాశనం చేసుకోకండి....రాజకీయాలు పక్కకు పెట్టి చదువు మీద ఆసక్తి చూపండి,మీ తల్లిదండ్రుల పేరు నిలబెట్టండి.ప్రజలు ఎమ్మెల్యే అడ్డుకోవడం లేదు...కేవలం కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే కావాలని రెడ్యానాయక్ అడ్డుకుంటున్నారు...దీనిని ప్రజలు గమనిస్తున్నారు.దయచేసి ఇప్పటికయినా మంచి మనసుతో,రాజకీయాల్లో స్నేహ భావం పెరిగేలా చేయండి.హుందాతనంతో వ్యహరించండి చిల్లరమల్లారా రాజకీయాలు పక్కకు పెట్టి గ్రామ అభివృద్ధికి బాటలు వేద్దాం.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన.

- నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :** గూడూరు మండలంలోని అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్ సమీక్షించారు. ప్రతి మంగళవారం రోజున ఆరోగ్య మహిళ క్లినిక్ ను ఏర్పాటు చేసి మహిళలందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేసి వారి ఆరోగ్యం పట్ల సరైన పోషకాలతో కూడినటువంటి ఆహారం తీసుకోవాలని, తగు జాగ్రత్తలు వహించాలని ఎప్పటికప్పుడు సమయానికి మందులు వేసుకోవాలని డాక్టర్ యమునా తెలిపారు. అయోధ్యపురం లో మహిళలు ఎక్కువగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని ప్రతి మంగళవారం రోజు అధిక సంఖ్యలో వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మందులు సరైన సమయానికి వాడాలని ఆయన సూచిస్తూ డాక్టర్లను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యమునా, డాక్టర్ పుష్పలత, హెచ్ ఇ ఓ లోక్యానాయక్, పి హెచ్ ఎన్ కోమల మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్న నందికంటి శ్రీధర్



**శుభ తెలంగాణ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజ్గిరి లోనే వినాయక్ నగర్ లో 2023 జులై సోమవారం నాడు భవాని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గా సాయి నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి అధ్యక్షులు నందిగంటి శ్రీధర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం నేరేడ్మెట్, ఆనంద్ బాగ్, మల్కాజిగిరి లోని ఫలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి రామచందర్, సాయిరాం, వంశీ ముదిరాజ్, జెకె సాయి, గణేష్ వర్మ, భరత్ యాదవ్, చారి, పవన్, సంతోష్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షానికి పెంకుటిల్లు నేలమట్టం.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :**గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉప్పల్ తండాలో అకాల వర్షానికి తెల్లవారుజామున 6 గంటల సమయంలో పెంకుటిల్లు నేలమట్టమయింది. ఆ కుటుంబంలో ఉన్నటువంటి వృద్ధ దంపతులు బాదావత్ రాజు,రంగి లో వారికో కుమారుడు రవి. గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మంగళవారం ఉదయం 6 గంటల లోపే మేము ఇంకా నిద్ర లేవక ముందే పెంకుటిల్లు మాపై కూలీ తీవ్రమైన గాయాలతో బయటపడ్డాం. మా తల్లిదండ్రులకు తీవ్రమైన గాయాలు కావడం వల్ల గ్రామస్తులు అందరూ కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఇంట్లో ఉన్న బియ్యం బురద పాలు అవడం, కూరగాయలు కూడా చిందరవందరమై పాడైపోయాయి. వండుకున్న అన్నం కూడా తినడానికి నోచుకోలేని పరిస్థితి ఎదురయింది.ఆ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆర్థికంగా ఆదుకోవాలని తండావాసులు అందరూ కోరుతున్నారు.

## కరెంట్ షాక్ తగిలి ఇల్లు దగ్ధం

**బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన విగ్రాం శ్రీనివాస్ గౌడ్**

**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట మండల కేంద్రానికి చెందిన చాకలి నింగమ్మ. చాకలి క్రిష్ణ నివాసం ఉంటున్న ఇల్లు సోమవారం కరెంట్ షాక్ తగిలి ఇంట్లో ఉన్నా వస్తువులతో పాటు కోంత డబ్బు కుడా కాలి బూడిద అయ్యాయి విషయం తెలుసుకున్న విగ్రాం రామా గౌడ్ పీపుల్స్ వెల్ఫర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు. మాజీ కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరక్టర్. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. విగ్రాం శ్రీనివాస్ గౌడ్ మంగళ వారం రోజు సాయంత్రం బాధిత కుటుంబాన్ని పరామర్శించి కోంత ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.
ఈ కార్యక్రమంలో మహంకాళి క్రిష్ణ మూర్తి. జిన్నా అశోక్ మరియూ గ్రామస్థులు పాల్గొన్నారు.

# మా సారు మాకు కావాలి.



- డిప్యూటేషన్ పై ఉపాధ్యాయులను బదిలీ చేస్తా: కాంప్లెక్స్ హెడ్మాస్టర్.
- కోరే. వెంకన్న పై విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం.
- విద్యార్థిని తండ్రిపై ఫోన్లో విరుచుకుపడ్డ స్కూల్ దత్తత.
- సమస్యను పరిష్కరిస్తానంటున్న ఎస్సై రాణా ప్రతాప్.




**మహబూబాబాద్ శుభ తెలంగాణ :** డిప్యూటేషన్ పై వెళ్ళిపోతా అంటున్న పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫుల్ సింగ్ పై వచ్చిన విమర్శలు తట్టుకోలేక స్కూల్ వదిలిపెట్టి వెళ్ళిపోతున్న ఈ విషయం తెలుసుకున్న విద్యార్థులు ఉపాధ్యాయుని పై ఉన్న మమకారం ప్రేమానురాగాలు తో ఆయనను కట్టడి చేసింది. విద్యార్థులు చెప్పిన వివరాల ప్రకారం ప్రధానోపాధ్యాయులు ఫుల్ సింగ్ మాకు ఎల్లప్పుడూ తోడుగా నీడగా ఉంటు ఆయన మీద ఇలాంటి దుష్ప్రచారం వస్తే ఊరుకునేది లేదని హైస్కూల్ ఎదుట బయటాయించి నిరసన వ్యక్తం చేశారు. అయితే ప్రతి ఒక్క విషయంలో మా విద్యార్థులకు అండగా ఉంటూ తన సొంత జీతం నుండి కూడా డబ్బులను విద్యార్థులకు పుస్తకాల రూపంలో పెన్నుల రూపంలో సహాయం చేసే మహోన్నత గుణము గళ్ళ ఉపాధ్యాయుడు మా ఫుల్ సింగ్ సారే మాత్రమే అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసి నిరసన వ్యక్తం చేయడంతో రంగంలోకి దిగిన గూడూర్ పోలీసులు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రధానోపాధ్యాయులు సమస్య ను గూడూరు మండల ఎస్సై రానాప్రతాప్ కు సమస్యను వివరించడంతో సమస్యను సర్దుమనిపిచ్చి విద్యార్థుల జీవితమే దేశ ప్రగతికి నాందే అని చెప్తూ మీ సమస్యను త్వరగా పరిష్కరిస్తా అంటూ వారి ఆవేదనను అర్థం చేసుకొని సమస్యను సాధ్యమైనంతవరకు పరిష్కరిస్తానని ఈ విషయంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాల్గొని విద్యార్థులకు కావలసిన వారు ఉపాధ్యాయులు మాత్రమే ఉపాధ్యాయులు లేని విద్యార్థులు ఉండలేని స్థితికి వచ్చిన కారణం ఏంటని ఆ సమస్యకు పరిష్కార దిశగా ఆలోచిస్తానని కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ కాంతారావు హామీ ఇచ్చారు. విద్యార్థులు చెప్పిన విధంగా స్కూల్ను దత్తత తీసుకున్న కోర వెంకన్నకు పోలిసింకు మధ్య ఏం గొడవ జరిగిందో తెలుసుకునే ప్రయత్నంలో పోలీసులు ఉన్నతాధికారులు విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.

**కోర వెంకన్న పై విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం:-**

పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ దత్తత తీసుకున్న కోరే.వెంకన్న గత కొన్ని సంవత్సరాల నుండి పాఠశాలను ముందుకు నడిపిస్తున్న విషయం తెలిసింది.కానీ ప్రతి పనికి విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తూ డెవలప్మెంట్ ఫీజులు, టై,బెల్టు, ఐడెంటి కార్డులు పంపిణీ చేస్తామని వారి దగ్గర నుండి వసూలు చేసి విద్యార్థులను ఇబ్బంది పెట్టి వసూళ్లకు పాల్పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తూ ప్రతి విద్యార్థి నుండి 3000 రూపాయల నుండి 12 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కాంతారావు సమక్షంలో ఆరోపించడం జరిగింది.

**విద్యార్థి తండ్రి పాఠశాలకు వస్తే నువ్వు ఎవరివి నా స్కూల్లోకి రావడానికి:-**

పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని తండ్రి బానోత్ నరసింహ నాయక్ తన కూతురు ఎలా చదువుకుంటున్నది అని విషయంలో స్కూల్లోకి వెళ్లి అడిగినందుకు ఆ స్కూలు ను దత్తత తీసుకున్న కోర వెంకన్న నరసింహ నాయక్ కు ఫోన్ చేసి నా స్కూల్లోకి వెళ్లడానికి నీకు ఎలాంటి హక్కు ఉన్నది అసలు ఎవరివి నా స్కూల్లోకి వెళ్లడానికి అనీ కోర వెంకన్న మంచి మర్యాద లేకుండా ఒక విద్యార్థిని తండ్రిని ఇలా అమర్యాదగా దూషించడం అనేది ఎంతవరకు సమంజసం అని మండల ఎస్సై తానా ప్రతాప్ మరియు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కాంతారావుకు వారి ఆధ్వర్యంలో ఫొనుగోడు స్కూల్ ఆవరణలో పత్రిక మిత్రుల సమావేశంలో ఆయన తెలియపరిచారు.

**సమస్యను పరిష్కరిస్తా.**

మండలంలోని పొనుగోడు సెకండరీ ఉన్నత పాఠశాల ఆవరణలో హెడ్మాస్టర్ కాంతారావు పాల్గొని ప్రధానోపాధ్యాయులు ఫుల్ సింగ్ డిప్యూటేషన్ గురించి మా వద్దకి ఎలాంటి ఉత్తర్వులు రాలేదని అలా వస్తే తక్షణమే తెలియజేస్తామని ఫూల్ సింగ్ కు విద్యార్థులు కూడా సహాయ సహకారాలు ఉన్నందున ఎట్టి పరిస్థితిలో డిప్యూటేషన్ పై పంపించే ఉద్దేశం లేదని ఈ పాఠశాలలో ఇంకా ఉపాధ్యాయులు కావలసి ఉన్నందున ,ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులు ఇద్దరికీ మరో ఇంకా ఐదుగురు ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపిస్తామని విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు కూడా ఆయన పూర్తిగా హామీ ఇచ్చి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాల దత్తత తీసుకున్న కోర వెంకన్న అలా అనడం సబబు కాదని కోరే. వెంకన్న దత్తత మాత్రమేనని ఆయన ఇలా విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేసి స్కూల్ డెవలప్మెంట్ ఫీజు అని ఒక పేరు పెట్టుకొని వసూలు చేయడం సరైనది కాదని ఆయన పత్రిక సమావేశంలో తెలియపరిచారు. మరియు దత్తత తీసుకోవడం అంటే తన సొంత డబ్బులతో విద్యార్థులకు గాని పాఠశాల పరిస్థితులకు అనుగుణంగా స్వతంగా ఖర్చులు పెట్టాలని ఇలా వసూలు చేయడం ఏంటని ఆయన అన్నారు. అదే విధంగా విద్యార్థులతో ఫూల్ సింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మీ ఆలోచనలు పక్కనపెట్టి చదువు మీద దృష్టి సాధించాలని ఆయన విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.

**విద్యార్థులకు తల్లిదండ్రులకు తగిన రీతిలో న్యాయం చేస్తా:**

ఎస్సై అయిన రాణా ప్రతాప్ విద్యార్థులు చేస్తున్న ఆందోళన తెలుసుకొని విని వెంటనే సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు వేశారు. పాఠశాల ఆవరణలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదు మరియు తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదును నేను తొందరలోనే దర్యాప్తు చేసి సమస్యకు వెంటనే పరిష్కారం చేస్తామని ఎట్టి పరిస్థితులలో తల్లిదండ్రులు అధైర్య పడద్దని వారికి తోడుగా తల్లిదండ్రులు తోడ్పాటునూ అందించాలని ఆయన ఎవరిని వదిలేది లేదని తొందరలోనే అందరికీ న్యాయం చేస్తానని గూడూరు మండల ఎస్సై రాణా ప్రతాప్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాణా ప్రతాప్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కాంతారావు వారిద్దరిచ్చిన హామీల మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన విరమింప చేశారు.



# బీసీ చేతి వృత్తుల పథకంలో సమగ్ర సర్వే జరపాలి



**టేకులపల్లి శుభ తెలంగాణ :**బీసీ చేతి వృత్తుల వారికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల పథకంలో సమగ్ర సర్వే జరపాలని విశ్వబ్రహ్మణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు ఐల నాగార్జునాచారి అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలో మంగళవారం విలేకరులో ఆయన మాట్లాడుతూ.. టేకులపల్లి మండలంలో నిజంగా కులవృత్తులు చేసుకునే వారికి కాకుండా ప్రభుత్వ విదివిదానలను పక్కన పెట్టి అనర్హులకు ఎంపిక చేశారని ఆరోపించారు. నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరిగిందని , ఎంపిక చేసిన లబ్దిదారుల్లో 90శాతం మంది అన్ని వసతులు కల్గినవారని, అర్ధికంగా లేని, బీద కుటుంబాలను సెలక్ట్ చేయలేదని ఆవేధన వ్యక్తం చేశారు. లబ్ధిదారులను మళ్ళీ పూర్తిగా సమగ్ర సర్వే చేయాలని మండల, గ్రామశాఖ అధికారులను కోరుతున్నమని, లేకుంటే జిల్లా కలెక్టర్ కు విన్నవించుకుటామని పేర్కొన్నారు.

# హామీ ఇస్తే తప్పనిసరి చేస్తా ఎమ్మెల్యే రెడ్యానాయక్..



**డోర్నకల్ శుభ తెలంగాణ :**కురవి మండలంలోని స్టేషన్ గుండ్రాతిమడుగు,పొలంపల్లి తండా, బంధం కొమ్ము తండా,హర్యా తండా,హరిదాస్ తండా,బాలు తండా, గ్రామంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటనలో భాగంగా కార్యకర్తలు ప్రజలు ఆట పాటలతో కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు తండాలలోని పర్యటించిన ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవ చేసి తండాలకు సిసి రోడ్లు నెల రోజు లోపే ఇస్తామని, ప్రతి గ్రామంలో నిరుపేదలకు మూడు లక్షలతో గృహ లక్ష్మి పథకం క్రింద రెండు పడకాల ఇండ్లు నెల రోజుల్లో ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు, దళితులకు దళిత బంధు వచ్చేలా చూస్తామని అన్నారు రైతులకు లావణ్య పట్టాల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, ఎంపీపీ గుగులోత్ పద్మావతి రవి నాయక్,జిల్లా నాయకులు బజ్జూరు పిచ్చిరెడ్డి,సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ముండ్ల రమేష్, మాజీ ఎంపీపీ రామచంద్రయ్య, మండల యూత్ అధ్యక్షుడు బానోతు రమేష్, సర్పంచులు, ఉప సర్పంచులు ఎంపిటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డ్ నెంబర్లు , సోషల్ మీడియా సూర్య, బానోత్ గణేష్, మహిళలు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్ అందజేసిన ఎమ్మెల్యే చంటిక్రాంతి కిరణ్



**శుభ తెలంగాణ :** ( సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన చాకలి రజిత గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నరు, సీఎం సహాయ నిధికి దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది, సీఎం సహాయ నిధి కింద 20000 రూపాయలు మంగళవారం ఎమ్మెల్యే చంటిక్రాంతి కిరణ్ చేతుల మీదుగా సీఎంఆర్ చెక్కు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమంతు, జడ్పిటిసి మల్లికార్జున పటేల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు,

# కార్తీక్ నేచర్ స్పేస్ లో గుర్తు తెలియని వ్యక్తులు కాలనీ వై స్ ప్రెసిడెంట్ పై దాడి



**కుత్బుల్లాపూర్ జులై 18 శుభ తెలంగాణ :**సూరారం, 129డివిసన్ శ్రీరామ్ నగర్ లోని కార్తీక్ నేచర్ స్పేస్ లో గుర్తు తెలియని వ్యక్తులు కాలనీ వై స్ ప్రెసిడెంట్ పై దాడిచేశారు , ఈ సంఘటన సూరారం గల వెంచర్ లో నిన్న సాయంత్రం , 7,40 గంటల సమయం లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నిన్న సాయంత్రం , 7,40 గంటల సమయం లో నలుగురు వ్యక్తులు మొహానికి మాస్కులు ధరించి టూ విల్లర్ ల పై వచ్చి కాలనీ వై స్ ప్రెసిడెంట్ ఎస్ . విటల్ వయస్సు 68, అతని పై దాడిచేసి పరారయ్యారు. వెనువెంటనే దగ్గరలో ఉన్న వాళ్ళు వెంబడించిన అతివేగంగా వెళ్లడం వలన వాళ్ళు తప్పించుకొని వెళ్లారు, వెనువెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ యిచ్చారు.కంప్లైంట్ తీసుకున్న పోలీస్ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు, అయితే సి సి కెమెరా ల ఫుటేజ్ తో గుర్తు తెలియని వ్యక్తులను గుర్తించడానికి సి సి ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు.

# ఎల్బీనగర్ బిజెపి పార్టీ సద్దుల సమావేశం...

కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** భారతీయ జాతీయ పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో హయత్ నగర్ లోని ఒక ఫంక్షన్ హాల్లో ఎల్బీనగర్ నియోజకవర్గ సద్దుల సమావేశానికి (%శ్రీబఅఎష్ట్ర ఎశీఇ ఝఊ%) నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మల్కాజ్గిరి జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, గడ్డి అన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా, చంపాపేట్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ.. సద్దుల సమావేశంలో భాగంగా చాలా మంది భాగస్వామ్యం కావడం చాలా గొప్ప విశేషం అని అలాగే ఈ ఒక్క రోజే కాకుండా ప్రతి రోజు మనం చేసే పనిలో పార్టీకి ఏదో ఒక విధంగా సేవ చేయాలి అని కార్పొరేటర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఇంచార్జ్ చాడ సురేష్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు, మహిళా మోర్చా నాయకులు, వివిధ డివిజన్ ల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, అని మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని



**(రాయికోడ్, శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండల కేంద్రంలో వివిధ గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె బాట కొనసాగుతుంది, తమ సమస్యలను పరిష్కరించాలని కార్మికుల కనీస వేతనం 20000 రూపాయలు వారాంతపు సెలవులు చేయాలని ప్రమాద బీమా 10 లక్షలు, ఆరోగ్య కార్డులు గుర్తింపు కార్డులు, అందించాలని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారికి, జిల్లా అధ్యక్షులు సత్తయ్య, సిఐటియు మండల కన్వీనర్ దశరథ్ , వివిధ గ్రామపంచాయతీ కార్మికులు మెమోరాండం ఇవ్వడం జరిగింది,



**శుభ తెలంగాణ :**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని శంభీపూర్ లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్సీ సన్మానించారు

# దేశాన్ని, రాష్ట్రాన్ని నాశనం చేసిందే కాంగ్రెస్!

- రైతాంగాన్ని ఆగం చేసిందే వారి దుష్ట పాలన
- కాంగ్రెస్ హయాంలో తాగేటందుకు కూడా నీళ్ళు లేవు
- కరెంటు కష్టాలు అన్నీ ఇన్నీ కావు
- కెసిఆర్ సీఎం అయ్యాకే రైతుల కళ్ళల్లో ఆనందం
- రైతుల సంక్షేమం కోసం అనేక పథకాల అమలు
- రైతుల కోసం ఇంతగా చేసిన ప్రభుత్వం న భూతో న భవిష్యత్
- దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో భూముల రేట్లు
- 3 గంటల విద్యుత్ చాలన్న రేవంత్ రెడ్డిని రైతులు నిలదీయాలి
- గతంలో రాష్ట్రాన్ని దేశాన్ని అంధకార బందురం చేసిన కాంగ్రెస్ ను నిలువరించాలి
- రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరి ని నిరసిస్తూ, పాలకుర్తిలో మండలంలోని పలు రైతు క్లస్టర్లను కలిపి నిర్వహించిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులకు పిలుపు





(తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :దేశాన్ని, రాష్ట్రాన్ని నాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ! రైతాంగాన్ని ఆగం చేసిందే ఆ పార్టీ దుష్ట పాలన. వారి పాలనలో సాగునీరు కాదు కదా, కనీసం తాంగేందుకు కూడా నీళ్ళు లేని దుస్థితి. కరెంటు కష్టాలు అన్నీ ఇన్నీ కావు. వారి పాలనలో అంతా అంధకార బందురమేనని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరి ని నిరసిస్తూ, జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలంలోని పలు రైతు వేదికల పరిధిలోని రైతులతో కలిపి పాలకుర్తిలో నిర్వహించిన సమావేశంలో మంత్రి కాంగ్రెస్ వ్యాఖ్యలపై తీవ్రంగా విమర్శించారు. పైగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించకపోవడం కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిదర్శనమని మండి పడ్డారు. ఇలాంటి రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే నట్టేట మునిగినట్లేనని చెప్పారు. ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బిఆర్ ఎస్ శ్రేణులకు, రైతులకు మంత్రి పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ పాలన అంతా అంధకార బందురం. అగమ్య గోచరం. కాంగ్రెస్ పాలనలో రైతులే కాదు దేశం, రాష్ట్రమే సర్వనాశనం అయింది. అభివృద్ధిలో వెనుకబడింది. నాడు రైతులు, కరెంటు పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. ఒక విజన్ లేకుండా సాగిన ఆ పాలన వల్లే ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు ఆ పార్టీ నేతలు మళ్ళీ అదే విధంగా మాట్లాడుతున్నారు. 3 గంటల కరెంటు చాలట. 1గంట పాటు ఇచ్చే కరెంటుతో ఎకరా భూమి పారుతుందట. రైతులకు చేటు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు ఉన్నాయి. వారి మాటలను సమర్ధించే విధంగా ఆ పార్టీ వైఖరి ఉంది. ఇలాంటి పార్టీ మనకు అవసరమా? అంటూ నాటి పరిస్థితులను మంత్రి రైతులకు వివరించారు. 3 పంటల బిఆర్ ఎస్ కావాలా? 3 గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా? ప్రజలు, ప్రత్యేకించి రైతులు తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సమితి కోఆర్డినేటర్లు, సభ్యులు, పలువురు రైతులు, ప్రత్యేకించి మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరవై నాలుగు గంటలు పోలీసులు పటిష్టమైన పెట్రోలింగ్...





**ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...**

**శాంతి భద్రతల సంరక్షణకు అన్ని చర్యలూ తీసుకుంటాం: కమిషనర్ డిఎస్. చౌహాన్ ఐపిఎస్**

**నూతన ఎల్బీనగర్ డీసీపీ కార్యాలయం, నాగోల్ పోలీస్ స్టేషన్ ప్రారంభం..**

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంగళవారం నూతన ఎల్బీనగర్ డిసిపి కార్యాలయం, నాగోల్ పోలీస్ స్టేషన్ లను కమిషనర్ డిఎస్. చౌహాన్ ఐపిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్. చౌహాన్ ఐపీఎస్ మాట్లాడుతూ, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతన ఎల్బీనగర్ డిసిపి కార్యాలయం, నాగోల్ పోలీస్ స్టేషన్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను అదుపులో ఉంచడానికి పోలీసులు శక్తి వంచన లేకుండా పని చేస్తున్నారన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రపంచ స్థాయి కార్పొరేట్ కంపెనీలు, ప్రముఖ ఐటి కంపెనీలు పని చేస్తున్నాయని, వారి క్షేమం కోసం ఇరవై నాలుగు గంటలపాటు పోలీసు వారి పటిష్టమైన పెట్రోలింగ్ ద్వారా నేరాలు అదుపులో ఉన్నాయని తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా, కల్తీ విత్తనాల మీద ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎన్నో కేసులు నమోదు చేసామని తెలిపారు. ఈవ్ టీజింగ్, మహిళల మీద వేధింపులు, చైన్ స్నాచింగ్, డ్రగ్స్ అక్రమ రవాణా, వాహనాల తప్పుడు నంబర్ ప్లేట్లు వంటి ఎన్నో రకాల నేరాల మీద కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అందువల్లే రాచకొండ పరిధిలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని పేర్కొన్నారు. రోడ్ల మిద, కళాశాలల్లో, పని చేసే చోట ఎదురయ్యే వేధింపులు, సామాజిక మాధ్యమాల్లో అపరిచితుల నుండి ఎదురయ్యే వేధింపుల గురించి భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాట్లాడుతూ.. తెలంగాణా పోలీస్ శాఖ శాంతి భద్రతల నిర్వహణలో అద్భుతంగా పని చేస్తోందని, పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం మరిన్ని పోలీస్ స్టేషన్ల ఏర్పాటు జరుగుతుందని, పోలీసు శాఖకు అవసరమైన అన్ని రకాల తోడ్పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే పూర్తిగా అధునాతమైన నూతన నాగోల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని మరో చోట నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. స్వరాష్ట్రంలో నూతనంగా ఎన్నో కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసి ప్రజలకు మరింత దగ్గరగా ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తర్వాత కొత్తగా 70 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహిళా భద్రత కోసం షి టీములు ఏర్పాటు చేయడం ద్వారా రోడ్ల మీద, మెట్రో రైళ్ళలో, బస్టాండు వంటి ప్రయాణ ప్రదేశాల్లో, ఆకతాయిల నుండి ఎదురయ్యే వేధింపుల నుండి మహిళలకు రక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ సత్యనారాయణ ఐపిఎస్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ చింతల అరుణసురేందర్ యాదవ్, ఎల్బీనగర్ డిసిపి సాయి శ్రీ ఐపిఎస్, ఎసిపిలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మూడు పంటలు కావాలా మూడు గంటలు కావాలా





- కాంగ్రెస్ కరెంట్ కుట్రలను తిప్పి కొడదాం
- కాంగ్రెస్ ను నమ్మితే కరెంట్ షాక్ లను కొనితెచ్చుకున్నట్టే పాముకాట్లకు పచ్చజెండా ఊపినట్టే
- ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్

**టేకులపల్లి శుభ తెలంగాణ :**టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి వర్యులు కేటీఆర్ ఆదేశాల మేరకు టీ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు 3 గంటల కరెంట్ చాలు 24 గంటల ఉచ్చిత కరెంట్ అవసరం లేదు చేసిన వాక్యాలకు వ్యతిరేకంగా రైతు వేదికల దగ్గరా రైతుల సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కుట్రలను రైతులకు వివరించాలని పిలుపునిచ్చారు అందులో భాగంగా ఈ రోజు ముత్యాలంపాడు గ్రామంలో రైతు వేదిక నందు రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్

# గౌరవనీయులైన శ్రీ భాష్యం ప్రవీణ్ గారి ఆర్థిక సహకారంతో నారా ఫౌండేషన్ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో 2 ఉచిత అన్న క్యాంటీన్లలో ఉచిత అన్నదానం



**శుభ తెలంగాణ :**గౌరవనీయులైన శ్రీ భాష్యం ప్రవీణ్ గారి ఆర్థిక సహకారంతో నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణంలోని యన్ ఆర్ టి సెంటర్ రైతు బజార్ ఎదురు గల ఉచిత అన్నా క్యాంటీన్ -1 మరియు కళామందిర్ సెంటర్ నందు గల ఉచిత అన్న క్యాంటీన్ -2 నందు పేద వారికి ఉచితంగా భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మాజీ %వీరా% కాటా శ్రీధర్, ఇర్లపాడు మాజీ %వీుజ% తలమాల మార్తయ్య, జిల్లా తెలుగు యువత కార్యదర్శి అబ్దుల్ మజీద్, చుండి సురేష్, పండు శ్రీను, గోపిదేశి%జ% పాల్గొన్నారు.



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణ%శీ%లో 27వార్డ్ నందు సింహం గాంధి గారు అనారోగ్య కారణంగా చనిపోయారు. ఈ విషయం తెలిసి 27వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి అన్నపరెడ్డి శ్రీలక్ష్మి గారు వార్డ్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# ఓటర్ల జాబితా రూపకల్పనలో పార్టీ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించండి

## ప్రత్తిపాటి పుల్లారావు



**శుభ తెలంగాణ :** రాబోయే ఎన్నికల కోసం ప్రస్తుతం రూపొందిస్తున్న నూతన ఓటర్ల జాబితా రూపకల్పన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు విస్తృతంగా పాల్గొనాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా చిలకలూరిపేట పట్టణం మరియు ఎడ్లపాడు మండలాలకు చెందిన బూత్ కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జుల తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ పార్టీలోని వివిధ హెూదాలలో ఉన్న నేతలంతా సమిష్టిగా ఓటర్ జాబితా రూపకల్పన కార్యక్రమంలో పాల్గొనాలని, నూతనంగా అర్హులైన వారిని ఓటర్లుగా చేర్పించుట, ఓట్లు ఏ కారణం చేతనైన గానీ లిస్టులో లేకుంటే వారిని మరల నూతన ఓటర్లుగా నమోదు చేయించుట, రెండు ప్రాంతాలలో ఓటు ఉంటే అటువంటి ఓట్లను ఓటర్ లిస్టు నుండి తొలగించుట వంటి తదితర అంశాలపై స్థానిక %దీ.నా.నా% లతో కలసి %దీ.నా.నూ% లు పనిచేయాలని తెలిపారు. ఓటరు లిస్ట్ వెరిఫికేషన్ సమయంలో %దీ.నా.నూ% లు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలియజేశారు. అలాగే సచివాల సిబ్బంది కూడా ఓటర్ జాబితా విధులను పారదర్శకంగా నిర్వహించాలని, అధికార పార్టీ నేతల ఒత్తిడులకు తలోగ్గ కుండా తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు గత రెండు మూడు సంవత్సరాలలో పట్టణంలోని కొన్ని పోలింగ్ స్టేషన్ ల పరిధిలో అధికార పార్టీ నేతలు, సచివాలయ సిబ్బంది కుమ్మక్కై దొంగ ఓట్లు నమోదు చేయడం జరిగిందని, వాటిని తమ పార్టీ నేతలు గుర్తించడం జరిగిందని. ఎన్నికల కమిషన్ కు సదరు దొంగ ఓట్ల వివరాలను అందజేశామని తెలిపారు. కాబట్టి అధికార పార్టీ నేతల ఆదేశాలను పాటించి మీ ఉద్యోగాలకు ప్రమాదం తెచ్చుకోవద్దని హితవు పలికారు. 150, 151 పోలింగ్ స్టేషన్ ల మార్పిడి విషయంలో అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తే న్యాయపోరాటానికైనా సిద్ధమని తెలియజేశారు.

# న్యాయవాది శ్రీనివాసరావుపై దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి





**శుభ తెలంగాణ :** అవనిగడ్డ బార్ అసోసియేషన్ న్యాయవాది జి. శ్రీనివాసరావు పై దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని ది .పిఠాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం కోర్టు విదులు బహిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ నుండి ర్యాలీగా కోర్టు బయటకు వచ్చి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం .రాజారావు మాట్లాడుతూ అవనిగడ్డ బార్ అసోసియేషన్ సెక్రటరీ జి శ్రీనివాసరావు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఆయనకు సంఘీభావం తెలియజేస్తూ, న్యాయవాదులపై ఇటువంటి దాడులు జరగడం బాధాకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు )పిఠాపురం యూనిట్ ప్రధాన కార్యదర్శి జి.ఎస్. భాస్కరాచార్యులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో పిఠాపురం, కాకినాడ, రాజమండ్రి ,బెజవాడ లలో కూడా న్యాయవాదులపై దాడులు జరిగాయని గుర్తు చేశారు. అవనిగడ్డ న్యాయవాది శ్రీనివాస రావు పై దుండగులు హత్యాయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో న్యాయవాదులకు రక్షణ కరువైందని తెలిపారు. న్యాయవాదులకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయవాదులకు రక్షణ చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై దాడులు జరుగుతుంటే ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరించడం, పోలీసులు నామమాత్రపు చర్యలు తీసుకోవడంతో ఇటువంటి సంఘటనలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ .ఎం .అలీ, ట్రెజరర్ బొల్లోజు రాజా, న్యాయవాదులు వి.వి. నగేష్ ,సురవరపు వెంకటేశ్వరరావు , కొంజర్ల అప్పారావు, అల్లాడ కోటేశ్వరరావు, యేసు రత్నం, గౌతు రాజా, కొంగు నూకరాజు, ముమ్మిడి శ్రీనివాసరావు , వి. వెంకటేష్, జి .పి .వి .సత్యనారాయణ ,పి రాజు, ఉదయ్ భాస్కర్ ఇతరులు పాల్గొన్నారు.

# రజిని హయాంలో చిలకలూరిపేట మంచినీటికి నోచుకోలేని దుస్థితి : ప్రత్తిపాటి

- రజిని గల్లాపెట్టె నింపుకోవడమే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు: ప్రత్తిపాటి
- ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురాకుండా పేదలపై భారం మోపారన్న ప్రత్తిపాటి



**శుభ తెలంగాణ :**మంత్రి రజిని తన గల్లాపెట్టె నింపుకోవడమే తప్ప చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తెదేపా హయాంలో వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేసి పూర్తి చేయడం జరిగిందని.. దాదాపు పూర్తయిన ఆస్పత్రిని కూడా అందుబాటులో తీసుకురాకుండా పేదలపై ఆర్థికభారం మోపారని ప్రత్తిపాటి తెలిపారు. వైద్యారోగ్య శాఖ మంత్రి రజిని హయాంలో ఆస్పత్రి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని... 4.3 ఏళ్లలో ప్రభుత్వ ఆస్పత్రిని అందుబాటులో తీసుకొచ్చేందుకు మంత్రి రజిని చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. సెల్ఫీ ఛాలెంజ్ చేస్తే మంత్రి మాట్లాడిన దాఖలాలు కూడా లేవని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి అవసరమైన పరికరాలు, సామగ్రిని కూడా సమకూర్చలేదని ప్రత్తిపాటి అన్నారు. ఇప్పుడేమో హడావుడిగా రూ.9.50 కోట్లు మంజూరు చేశామని ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. కొండవీడు కోటను రూ.20 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని ఆర్భాటపు ప్రకటనలు చేశారని... చేతల్లో మాత్రం మొండిచేయి చూపారని ఎద్దేవా చేశారు. వైకాపా ప్రభుత్వంలో కొండవీడు కోటలో ఒక అడుగు పనిచేసింది లేదని.. ఒక ఇటుక కూడా పెట్టింది లేదని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్పత్రిని చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు ఎప్పటిలోగా అందుబాటులోకి తెస్తారో మంత్రి చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. చిలకలూరిపేట ఆస్పత్రి అందుబాటులోకి రాకపోవడం వల్ల ప్రజలు గుంటూరు జీజీహెచ్, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి డబ్బులు చెల్లించి వైద్యం పొందాల్సిన పరిస్థితి నెలకొందని... ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఇబ్బంది పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. మంత్రి రజిని వైఫల్యం కారణంగా పేదలు పూర్తిగా నష్టపోయారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద పడకల ఆస్పత్రి అందుబాటులోకి వచ్చి ఉంటే పేదలపై లక్షల రూపాయల భారం పడకుండా ఉండేదని అన్నారు. రూ.9.50 కోట్లు మంజూరు చేయించినట్లు మీడియాలో, పత్రికల్లో రాయించుకున్నారని... ఎన్నికల కోడ్ వచ్చే లోపు రూ.9.50 కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ ఆస్పత్రిని పూర్తి చేస్తారా లేదా కొండవీడు కోట అభివృద్ధి లాగానే పత్రికా ప్రకటనలే పరిమితం చేస్తారా? లేక సామాజిక మాధ్యమాల్లో హడావుడి చేయడానికే పరిమితం చేస్తారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. మంత్రి అసమర్థత వల్లే చిలకలూరిపేట పట్టణ ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మూడ్రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తున్నారని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడ్డాయని.. సాగర్ లో నీళ్లు ఉన్నాయని..ఏ అకాల వర్షాలు కురిసినా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఎందుకు నింపలేదని మంత్రి రజినిని ప్రశ్నించారు. ఎంత నీరు అవసరం ఉంది.. మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారు.. అధికార యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. సాగర్ జలాలు విడుదల చేసే వరకు పట్టణానికి ఎంత నీరు అవసరం ఉందో తెలుసుకోవాల్సిన కనీస బాధ్యత మంత్రిపై లేదా అని అన్నారు. మంత్రి రజిని పుణ్యమా అని ఎంతోమంది ప్రజలు జ్వరాలు, అంటువ్యాధుల బారిన పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకపక్క వంద పడకల ఆస్పత్రిని పూర్తి చేయలేదని.. మరోపక్క మంచినీరు అందుబాటులో లేకుండా చేశారని అన్నారు. అరకొరగా సరఫరా చేస్తున్న నీటిని కూడా శుద్ధి చేయకుండా విడుదల చేస్తున్నారని తెలిపారు. చివరికి చిలకలూరిపేట పట్టణానికి మంచినీటికి కూడా నోచుకోలేని దుస్థితిని మంత్రి రజిని తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు. అభివృద్ధి పనులు చేసిన వైకాపా కార్యకర్త, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన బాషాకు బిల్లులు రాకుండా మానసిక క్షోభకు గురిచేసి చనిపోయేలా చేశారని ప్రత్తిపాటి ఆరోపించారు. మంత్రి రజిని కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టి బాషా మృతికి కారణమయ్యారని అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు కూడా న్యాయం చేయలేని రజినికి మంత్రి పదవి ఎందుకని ప్రత్తిపాటి ప్రశ్నించారు.



**శుభ తెలంగాణ :**నల్లమడ రైతు సంఘము ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షకు మద్దతు ఇచ్చిన మహిళలపై పోలీసులు ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేనపార్టీ ఉమ్మడి గుంటూరు జి టీవీల్లా కార్యదర్శి తోట రాజారమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వృద్ధ మహిళలను సైతం ఈడ్చేయటన్ని దారుణమైన చర్య అని అన్నారు.వైసీపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి రైతులు, మహిళలు అంటే చులకన భావం ఉందని అర్ధమవుతుంది అని రాజారమేష్ అన్నారు. రైతులు, మహిళలు చేసే పోరాటలపై ఈ ప్రభుత్వం ఉక్కుపాదం మోపటం ప్రజాస్వామ్యములో వుంటున్నమా లేక నియంత పాలనలో వుంటున్నామో అర్థం కావట్లేదని ఎద్దేవా చేశారు.రైతుల, మహిళల సమస్యలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోరాడుతున్నారని రాజారమేష్ తెలిపారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

# మృతదేహంతో కంపెనీ ముందు కుటుంబ సభ్యులు ఆందోళన

కంపెనీ యాజమాన్యం కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్

కంపెనీ యాజమాన్యం పై ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**ఇబ్రహీంపట్నం జూలై 18 శుభ తెలంగాణ :**శామీర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్ పై ఓవర్ స్పీడ్ తో అదుపుతప్పి ఒక లారీ బీభత్సం సృష్టించింది. డివైడర్ దాటుకొని వెళ్లి ఎదురుగా వచ్చే రెండు వెహికల్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే ముగ్గురు చనిపోయారు చనిపోయిన వారిలో ఒకరు ఇబ్రహీంపట్నం రాయపోల్ గ్రామానికి చెందిన వనమల్ల నరసింహ (48) గా పోలీసులు గుర్తించారు. సోమవారం తుర్కయంజాల్ కంపెనీలో పనిచేసే నరసింహ బొలోరా వాహనంలో కంపెనీకి సంబంధించిన లోడు వేసుకొని మేడ్చల్ వైపు వెళుతుండగా ఓవర్ స్పీడుతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న నరసింహ కు చెందిన బొలెరో వెహికల్ ను ఢీకొనడతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన నరసింహ మృతదేహాన్ని తుర్కయంజాల్ లోని పని చేస్తున్నటువంటి కంపెనీ వద్దకు తీసుకువెళ్లి కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఆయన కంపెనీలో గత పది సంవత్సరాలుగా నరసింహ పనిచేస్తున్నాడు. డ్యూటీలో ఉండగానే చనిపోవడంతో కంపెనీ యాజమాన్యం కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు స్థానికులు గ్రామ సర్పంచ్ బల్వంత్ రెడ్డి తో కలసి ధర్నా నిర్వహించారు. కంపెనీ మూసేయడంతో కంపెనీ యాజమాన్యం పై ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.స్థానికుల వివరాల ప్రకారం సోమవారం జరిగినటువంటి యాక్సిడెంట్ విషయాన్ని తెలుసుకొని కంపెనీ యజమాని పరార్ లో ఉన్నట్టు తెలిపారు. నరసింహకు కుమార్తెలు ఉండడంతో ఇంటికి పెద్ద దిక్కైన నరసింహ చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువులు డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

**శుభ తెలంగాణ :** ప్రజలను మెరుగైన, వేగవంతమైన సేవలందించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. మంగళవారం రాజమండ్రి. నగరంలో 37, 38, 43 వార్డులలో 'జగనన్న సురక్ష' కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలకు ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల కారణంగా ప్రజలు తీవ్రంగా నలిగిపోయేవారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఎటువంటి పనులు జరిగేవి. కావన్నారు. కుల ధృవీకరణ పత్రం కావాలంటే కాళ్ళరిగేలా తిరగవలసి వచ్చేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలందరికీ సమర్ధవంతమైన పాలన అందాలన్న సదాశయంతో వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేశారని అన్నారు. ఏ చిన్న అవసరం ఏర్పడినా ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్ళకుండానే వాలంటీర్ల ద్వారా మీకు కావలసిన అన్ని సదుపాయాలు కలుగజేస్తున్నారని చెప్పారు. చక్కని సంక్షేమ పాలన, అభివృద్ధి పాలన అందిస్తున్న వైసీపీ ప్రభుత్వం మళ్ళా అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీ భరత్ అన్నారు. ప్రజలు పూర్తిగా అలోచించి ఏ ప్రభుత్వ పాలనలో మంచి జరిగిందో, ఎవరు ప్రజల కోసం ఆలోచిస్తున్నారో గ్రహించాలన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో అనేక సమస్యలు పరిష్కరించామని చెప్పారు. కేవలం తెల్లరేషన్ కార్డుదార్ల ఇళ్ళకే కాకుండా అందరి ఇళ్ళకూ వెళ్ళి వారి అవసరాలు, సమస్యలు తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీ భరత్ అధికారులకు సూచించారు. రాజమండ్రి అర్బన్ వైసీపీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి. సంక్షేమం రెండు కళ్ళుగా చక్కని పాలన అందిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి నెగ్గించవలసిందిగా కోరారు. ప్రతిపక్షాల విమర్శలు పట్టించుకోవద్దని, వాటిలో ఎటువంటి వాస్తవాలు లేవన్నారు. అనంతరం కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆయా పత్రాలను అందజేశారు. అలాగే పలువురికి రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ 37, 38, 43 వార్డుల పరిధిలో కుల ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న 4,683 మందికి, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న 4,105 మందికి ధృవీకరణ పత్రాలను అందజేశామని చెప్పారు. ఈ ధృవీకరణ పత్రాలను ఎంపీ భరత్, కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నగర కోఆర్డినేటర్ అడపా శ్రీహరి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ పీఎం సత్యవేణి, డిప్యూటీ కమిషనర్ జీ సాంబశివరావు, రెవెన్యూ ఆఫీసర్ సీహెచ్ భాస్కర్, ఎస్ఐ అమీనా బేగం, క్లస్టర్ ఇన్చార్జులు మజ్జి అప్పారావు, బర్రె కొండబాబు, 37, 38, 43 వార్డు ఇన్చార్జులు ఇసుకపల్లి శ్రీనివాస్, అరిగెల బాబు, హసీనా బేగం, గూడూరి రాధిక, దుంగా మంగాలక్ష్మి, బాలాజీ రెడ్డి, సుబ్బవరపు సూరిబాబు, సుందర్సింగ్ సోడదాసి, సుంకర అంజిబాబు, సాయిబాబా, లక్కోజు ఓంకార్, సాధిక్ హుస్సేన్, రేగుళ్ళ నాని, నందివాడ సత్యనారాయణ, తిరగాటి దుర్గ, కృష్ణ వేణి, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రారంభం కాబోతున్న దోమల బెడద ఇక జాగ్రత్త

- ప్రస్తుతం వాతావరణంలో మార్పుల వలన దోమల బెడద
- చిన్న పెద్ద మగ ఆడ తేడా లేదు కంటికి కనిపిస్తే దోమ కాటే
- రోగాల బారిన పడకముందే తస్మత్ జాగ్రత్త
- ప్రభుత్వం సరైన ప్రణాళికతో సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేస్తారా



**శుభ తెలంగాణ ::**ప్రస్తుతం ఎండాకాలం వీడి వర్షాకాలంలో అడుగులు పెడుతున్నాం.అయితే ప్రజలందరూ దోమల బెడద వలన ఇబ్బందులకు గురౌవ్వాల్సిందే. నేల తడికి అందులో పల్లెల్లో పంట పొలాల వలన దోమల సంఖ్య అధికంగా పెరుగుతుంది.ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజక వర్గంలో తస్మాత్ జాగ్రత్త అంటూ దోమలు హెచ్చరిస్తున్నాయి. తొలకరి పలకరించింది. ఎండ తాపం తీరి వాతావరణం చల్లబడింది. సీజన్ తో పాటు సీజనల్ వ్యాధులకు జూన్ మాసం స్వాగతం పలుకుతుంది, అందులో ముఖ్యంగా దోమల దండయాత్ర ప్రారంభమౌతుంది. మనిషి ఉసురునే తీస్తేస్తుంది.ఈ కాలంలో ప్రజలకు తిప్పలు కానీ వ్యాపారస్తులకు సుమారు ఆదాయం దోమ తెరలు, కాయిల్స్, న్యూ నెల బాల్స్ ఇలా ఎన్నో ప్రయత్నాలతో డబ్బును కర్చుచేస్తారు. లక్ష్యల రూపాయలు మురుగు కాలువల్లోకి పారేసుకునట్టే ఎందుకనగా అవి కొంత పరిమితిలోనే పని చేస్తాయి కాబట్టి.చిన్న పాటి జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యానికి కాపాడుకోవాలని, ప్రజా చైతన్యాన్ని కల్పించాలని ప్రజాప్రతినిధుల నుంచి అధికార గణం వరకు చెప్పే మాటలు విఫలమై దోమ వెక్కిరిస్తుంది, చెట్టంత మనిషి ప్రాణాన్ని అమాంతం కబలించి వేస్తుంది.ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజక వర్గ ప్రాంతాల్లో దోమల ప్రభావం ముఖ్యంగా మారుమూల గ్రామాల్లోని పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితుల పై తీవ్ర ప్రభావం చూపిస్తుంది.దీని ప్రభావం పైకి సాదాసీదా విషయంగా కనిపిస్తున్నప్పటికీ ఎన్నో కుటుంబాల జీవన పరిస్థితులు దిగజారే ప్రమాదం ఉంది, ప్రభుత్వం ముందుగానే సరైన ప్రణాళికలతో దోమలను అరికట్టి సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేయకపోతే ఎన్నో కుటుంబాలు కుదేలయ్యే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో ప్రజలకు పట్టిపీడించడానికి పెద్దయెత్తున వ్యాధులు కూడా పొంచి ఉన్నాయి, తస్మాత్ జాగ్రత్త అని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఈ కాలంలో ప్రజలకు అతి పెద్ద ముప్పుగా మారేది, డెంగ్యూ జ్వరం, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు దోమల కారణంగా వచ్చే ఈ జబ్బు బారిన పడకుండా అందరూ ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

# అసలోడు వచ్చే వరకూ కొసరోడికి పండగే..?

## ఒంగోలులో లోకేష్ కు జూ.ఎన్టీఆర్ ఫ్యాన్స్ షాక్.. !




**శుభ తెలంగాణ :**ఏపీలో రాజకీయాలు రోజు రోజుకు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా జనసేన పార్టీ కి గ్రాఫ్ బాగా పెరిగిపోతుంది.వారాహి యాత్ర కు ముందు వారాహి యాత్ర తరువాత అన్నట్లు పవన్ గ్రాఫ్ పెరిగిపోయింది. రాబోయే ఎన్నికల్లో జనసేన ఒంటరిగా బరిలోకి దిగిన ఆశ్చర్యం లేదు అన్నట్లు ఉంది. జనసేన బలం పెరుగుతుండడం తో అధికార పార్టీ వైస్సార్సీపీ సైతం టిడిపి ని పక్కకు పెట్టి జనసేన పైనే ఫోకస్ చేస్తుంది. ఇదిలా ఉంటె..తాజాగా ప్రకాశం జిల్లా ఒంగోలు లో నెక్స్ట్ సీఎం జూనియర్ ఎన్టీఆర్ అంటూ ఫ్లెక్సీలు వెలువడం చర్చగా మారింది. అసలు రాజకీయాల్లోకి లాగొద్దు అంటూ ఎన్టీఆర్ చెప్పకనే చెపుతుంటే, అభిమానులు మాత్రం ఆయన్ను రాజకీయాల్లో ఆహ్వానిస్తున్నారు.

తాజాగా ఒంగోలు ప్రధాన కూడలిలో నెక్స్ట్ సీఎం జూనియర్ ఎన్టీఆర్.. 'అసలోడు వచ్చే వరకూ కొసరోడికి పండగే' అంటూ ఫ్లెక్సీల ఏర్పాటు చేశారు. ఓవైపు లోకేష్ యువగళం పాదయాత్ర ప్రకాశం జిల్లాలో జరుగుతున్న సమయంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం కలకలంరేపుతోంది. అంతేకాదు ఆ ఫ్లెక్సీలలో పెద్ద ఎన్టీఆర్తో పాటు చంద్రబాబు ఫోటోలు కూడా ఉన్నాయి. ఎవరిని ఉద్దేశించి ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారనే చర్చ జరుగుతోంది.. వీటిని ఎవరు ఏర్పాటు చేశారో టీడీపీ నేతలు ఆరా తీస్తున్నారు.

ఏపీలో వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో ఎలాగైనా టీడీపీని అధికారంలోకి తెచ్చేందుకు ఓవైపు నారా లోకేష్ పాదయాత్ర చేస్తుండగా.. ఇప్పుడు ఆయనకు పార్టీలో కనిపించని ప్రత్యర్ధిగా మారిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు చికాకు పెడుతున్నారు. ఇప్పటికే చంద్రబాబు టూర్లలో జూనియర్ ఎన్టీఆర్ నినాదాలు చేస్తూ ఆయన్ను చికాకు పెడుతున్న జూనియర్ అభిమానులు ఇప్పుడు నారా లోకేష్ ను సైతం టార్గెట్ చేసుకుంటున్నారు. ఒంగోలులో తాజాగా ఇలాంటిదే మరో ఘటన చోటు చేసుకుంది. ప్రకాశం జిల్లాలో పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ కు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు అనుకోని షాకిచ్చారు. జూనియర్ ఎన్టీఆర్ ను తదుపరి సీఎంగా పేర్కొంటూ ఓ ఫ్లెక్సీ పెట్టారు. అంతటితో ఆగకుండా ఓ కోట్ కూడా పెట్టారు. దీంతో ఇప్పుడు ఆ కొటేషన్ లో వాడిన పదాలు కచ్చితంగా లోకేష్ తో పాటు చంద్రబాబును కూడా మంటపుట్టించేలా ఉన్నాయి. ఈ నేపథ్యంలో లోకేష్ కానీ, టీడీపీ నేతలు కానీ ఎలా స్పందిస్తారన్నది చూడాల్సి ఉంది. ఇంతకీ ఆ ఫ్లెక్సీలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఏం పెట్టారో తెలుసా. అసలోడు వచ్చే వరకూ కొసరోడికి పండగే అనే కామెంట్ ను ఫ్యాన్స్ పెట్టారు. దీనర్ధం అసలోడైన జూనియర్ ఎన్టీఆర్ వచ్చే వరకూ కొసరోడు అయిన నారా లోకేష్ కు పండగే అన్న మాట. ఇప్పుడు పాదయాత్రగా వస్తున్న నారా లోకేష్ కు భవిష్యత్తులో జూనియర్ ఎన్టీఆర్ పార్టీలో క్రియాశీలకం అయి బాధ్యతలు చేపట్టే వరకూ పండగే అనే అర్దం వచ్చేలా ఫ్యాన్స్ పెట్టిన ఈ ఫ్లెక్సీ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వైరల్ అవుతోంది.

గతంలో 2009 ఎన్నికల సమయంలో ఓసారి టీడీపీ కోసం తిరిగి విస్తృతంగా ప్రచారం చేసిన జూనియర్ ఎన్టీఆర్.. ఆ ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయాక మళ్లీ కనిపించలేదు. అయితే చంద్రబాబు తన కుమారుడు లోకేష్ కోసమే జూనియర్ ను పక్కనబెట్టేశారన్న ప్రచారం మాత్రం రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా సాగుతోంది. కానీ చంద్రబాబు కుటుంబంతో ఇప్పటికీ సన్నిహితంగా ఉంటున్న జూనియర్ ప్రస్తుతం సినిమాలపైనా తన దృష్టిపెట్టారు. భవిష్యత్తులో టీడీపీ పరిస్థితి మరీ దారుణంగా మారితే అప్పుడు ఆయన ఎంట్రీ ఇవ్వొచ్చన్న ప్రచారం మాత్రం సాగుతోంది. ఈ లోపు ఆయన అభిమానులు చంద్రబాబు, లోకేష్ ను చికాకుపెడుతున్నారు.

ఇదే ఫ్లెక్సీ లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్(స్వర్గీయ) ఫొటోతో పాటు .. లోకేష్ తండ్రి, టీడీపీ అధినేత చంద్రబాబు బొమ్మ కూడా ఉండడం గమనార్హం. ఇక లోకేష్ను ఎన్టీఆర్ రాజకీయ వారసుడిగా ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని.. సిసలైన వారసులకే పార్టీ పగ్గాలు అప్పజెప్పాంటూ ఓ వర్గం మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com